సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 3 జనవరి 2026 పేజీలు 8











# బీమాతో ఆక్వా రైతుకు ధీమా..

- నూతన సంవత్సరం ఆక్వా రైతులకు ఊరట
- ప్రధానమంత్రి మత్స్య కిసాన్ పథకం ద్వారా వర్తింపు
- జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష పదివేల ఎకరాలలో ఆక్వా సాగు
- ఆక్వా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కృత్తివెన్ను మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి అధిక ఆదాయం తెచ్చిపెట్టే ఆక్వా రంగం ఇటీవల కాలంలో కుదేవులవుతున్న సంగతి పాఠకులకు విదితమే. ప్రకృతి వైపరీత్యాల వల్ల, వాతావరణ పరిస్థితులను బట్టి ఆక్వా రైతులు పంటను నష్టపోవటం ఒక కారణం అయితే. నాణ్యమైన రొయ్య పిల్ల లభించకపోవడం వల్ల కూడా ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఇటీవల కాలంలో అంతర్జాతీయ మార్కెట్ లో ఏర్పడిన కొన్ని ఇబ్బందికర పరిస్థితులు బట్టి ఆక్వా రైతుల పరిస్థితి మరింత దిగజారింది. ఇన్ని ఒత్తిడిలో ఎంతోమంది

మిగతా 2లో

## రహదారుల అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు

**ఎంపీ వల్లభనేని బాలశౌరి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణాజిల్లా జాతీయ, రాష్ట్ర రహదారులు, పోర్టు కనెక్టివిటీ రహదారులు, రింగ్ రోడ్డు అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు రూపొందించామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి

2లో..



## భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి..

- ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు
- కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ
- రైతుల తరపున గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- మిగతా 2లో...

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 02, మేజర్ న్యూస్ :** దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా





గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను
## కూటమి సరిచేస్తుంది

రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు భరోసా

ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

సిద్ధాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభం

7

(మొదటిపేజీ తరువాయి)

## భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి..




తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత అనుసంధానంతో భూమి యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కంచికచెర్ల మండలం, పెండ్యాలలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. భూ యజమానులకు హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను ఈ–కేవైసీతో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు వేగవంతమైన సేవలు అందనున్నాయని వివరించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రోవర్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి భూ యజమానుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. వరదలు వంటి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. కొత్త ఏడాదిలో ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**గ్రామాన్ని ప్రగతి దిశగా నడిపించాలి:** మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పెండ్యాల గ్రామాన్ని మరింత ప్రగతి దిశగా నడిపించేందుకు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయాలను పెంచేందుకు చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా గ్రామంలో 33 శాతానికి పైగా హరిత విస్తీర్ణం పెంపునకు కూడా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి వై.మోహన్‌రావు, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ షబ్బీర్ పాషా, తహశీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద అలీ పాషా, రైతులు పాల్గొన్నారు.

# బీమాతో ఆక్వా రైతుకు ధీమా..

(మొదటిపేజీ తరువాయి)

ఆక్వా రైతులు తమకున్న ఆస్తులను సైతం అమ్ముకున్న పరిస్థితులు చాలానే ఉన్నాయి అంటేనే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పథకం కింద జాతీయ బీమా రంగ సంస్థలు భీమా అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో ఈ పథకం అమలవుతుంది. వెనామి, టైగర్, స్కాంపి వంటి రకాల రొయ్యల సాగుకు బీమా కల్పిస్తారు. బీమా సౌకర్యం ఉంటే కొంతమేర నష్టాల నుంచి గట్టెక్కేందుకు వీలవుతుంది. జిల్లాలో సుమారు లక్ష పదివేల ఎకరాలలో రొయ్యలు, చేపలు సాగు కొనసాగుతుంది. వీటికి ఆయా సీజన్లలో వచ్చే తెగుళ్లు సోకితే ఒక్కసారిగా నష్టపోయి అప్పుల పాలై ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయి. ఆక్వా రైతు కష్టం బూడిదలో పోసిన పన్నీరుల కాకుండా భీమా ద్వారా కొంతమేర నష్టాల నుంచి గట్టెక్కేందుకు అవకాశం ఉంది ఆక్వా రైతులు దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.

**గ్రామ సచివాలయాల్లో సంప్రదించాలి..** భీమా సౌకర్యం కావలసిన రైతులు నేరుగా గ్రామ సచివాలయాల్లో మత్స్య శాఖ సిబ్బందిని సంప్రదిస్తే వివరాలు తెలియజేస్తారు సాగు ధ్రువపత్రాలు ప్రీమియం నగదు చెల్లిస్తే ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తారు ఆక్వా సాగు దారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**భీమా రిజిస్ట్రేషన్ ఇలా...** ఆక్వా సాగు అనుమతులు, భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండాలి అర్హత కలిగిన రైతులు నేరుగా ఎకరాకు రూ 10 వేలు కడితే రూ 3



లక్షల వరకు భీమా చెల్లిస్తారు సుమారు 10 ఎకరాల వరకు ఈ పథకం వర్తిస్తుంది సాగు మొదలైన 15 రోజుల నుంచి 60 రోజుల వరకు భీమ పొందవచ్చు అనధికార ఆక్వాసాగుకు ఈ పథకం వర్తించదు.

**ఆక్వా రైతులు సద్వినియోగం చేసుకోవాలి...** ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పథకం కింద ఈ బీమా సౌకర్యం ఆక్వా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆక్వా రైతులు వ్యాధులతో ప్రకృతి వైపరీత్యాలతో ఆక్వా సాగులో తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు వారికి కొంత ఉపశమనం కలిగించేందుకు ఈ ప్రయత్నం ప్రతి ఆక్వా రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

**– ఏడిఏ జె ఆంజనేయులు**

# మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో 10 రోజుల పాటు ఖాదీ ఎగ్జిబిషన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఖాదీ పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు, గ్రామీణ కళాకారుల జీవనోపాధి ప్రోత్సహించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేలా ఖాదీ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా. ఎస్. గ్రీప్ తెలిపారు. స్థానిక పడమట రామినేని వారి వీధిలోని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ ఖాదీ మహోత్సవం నిర్వహణపై మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను 3 తేదీ శనివారం సాయంత్రం 5:00 గంటలకు స్థానిక పంట కాలువ రోడ్డులోని మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రదర్శనను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ప్రారంభిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, కేవీ ఐబీ సీఈవో కట్టా సింహాచలం, పరిశ్రమల శాఖ సంచాలకులు శుభం బన్సల్, ఎస్ఎల్బీసీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస దాస్యం, తదితరులు పాల్గొననున్నార న్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారు లచే 100 కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనలో ఖాదీ వస్త్రాలు, చేతివృత్తుల వారి నైపుణ్యంతో తయారైన విభిన్న రకాల ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామీణ కళాకారులను ప్రోత్సహించేందుకు నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, కొనుగోలు చేసి చేతివృత్తుల వారికి, హస్తకళాకారులకు చేయూత నందించాల్సిగా కె.వి.ఐ .సి సంచాలకులు డా. ఎస్ గ్రీప్ తెలియజేశారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయ సంచాలకుల ఆర్.ఎల్. ఎన్. మూర్తి మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద తయారైన ఉత్పత్తులకు ఈ ఎగ్జిబిషన్ లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తయారీదారులు, కళాకారుల ప్రతిభను చాటేందుకు ఈ వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొందూరు ఖాదీ, ధర్మవరం సిల్క్, కలంకారీ ప్రింటింగ్, చెక్క బొమ్మలు, చేతితో తయారు చేసిన వైవిధ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, వాటిని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు ఆర్.ఎల్. ఎన్. మూర్తి తెలియజేశారు.

# రహదారుల అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు

(మొదటిపేజీ తరువాయి)

కొల్లు రవీంద్ర, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, అవనిగడ్డ, పెడన, పామర్రు, గుడివాడ, పెనమలూరు, విజయవాడ తూర్పు నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్ రావుతో కలిసి జాతీయ, రాష్ట్ర రహదారులు, పోర్టు కనెక్టివిటీ రోడ్లు, అమరావతి రింగ్ రోడ్డు అభివృద్ధి, భూ సేకరణ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీతో పాటు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు వారి పరిధిలోని 216, 65, 165 జాతీయ రహదారుల అభివృద్ధిలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. 4 వరుసలుగా ఉన్న జాతీయ రహదారి 65ను 6 వరుసల రహదారిగా, అదేవిధంగా 2 వరుసలుగా ఉన్న జాతీయ రహదారి 216ను 4 వరుసల రహదారిగా విస్తరించేందుకు రూపొందిస్తున్న వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)లో పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని వారు జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులను కోరారు. అనంతరం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తిచేసి పోర్టు కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. దీనిలో భాగంగా దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో పోర్టు అనుసంధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దాదాపు రూ.2 వేల కోట్ల వ్యయంతో మచిలీపట్నం విజయవాడ 4 వరుసల జాతీయ రహదారి 65ను 6 వరుసల రహదారిగా విస్తరిస్తున్నామని, అలాగే జనాభా పెరుగుదల, వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు దృష్టిలో పెట్టుకుని రూ.38 వేల కోట్ల వ్యయంతో 189.930 కిలోమీటర్ల అమరావతి రింగ్ రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.25 కోట్ల వ్యయంతో గుడివాడ పట్టణంలో జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. 350 కిలోమీటర్ల కత్తిపూడిఒంగోలు 2 వరుసల 216 జాతీయ రహదారిని 4 వరుసల రహదారిగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెబుతూ, లోసరి వంతెన నుంచి తాళ్లపాలెం, గిలకలదిండి, ఉల్లిపాలెం, వాడపాలెం, కోడూరు మీదుగా తీరం వెంబడి అనుసంధానం చేసి అభివృద్ధి చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర సూచన చేశారని, దీనివల్ల పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై కేంద్రమంత్రి నితిన్ గట్కరితో చర్చించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పీఎం గతిశక్తి పథకం ద్వారా పామర్రు, చల్లపల్లి ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానానికి సంబంధిత అధికారులతో ప్రతిపాదించినట్లు తెలిపారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, పెనమలూరు వద్ద డ్రైనేజీ సమస్యలు, అవసరమైన చోట్ల అప్రోచ్ రహదారులు, అండర్ పాస్ ల ఏర్పాటు చేసే విధంగా డి పి ఆర్ లో రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. కంకిపాడు నుండి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రతిపాదించామని దీనిని రింగ్ రోడ్డుతో అనుసంధానానికి సూచించామన్నారు.

**అమరావతి రింగ్ రోడ్డుకు సమాంతరంగా నియోజకవర్గాల రహదారుల అభివృద్ధి**

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దాదాపు 189 కిలోమీటర్ల అమరావతి రింగ్ రోడ్డు కృష్ణాజిల్లాలో ఉయ్యూరులోని వల్లూరి మీదగా వెళ్లే రహదారికి సమాంతరంగా మచిలీపట్నం, పామర్రు, గుడివాడ ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 216 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానంతో పాటు తీర ప్రాంతాలకు మేలు జరిగే విధంగా విస్తరణకు ప్రతిపాదించామన్నారు. దీనివల్ల పర్యాటక ప్రాంతం మంగినపూడి బీచ్ అభివృద్ధితోపాటు పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. లోసరి వంతెన దగ్గర నుంచి కోడూరులోని ఉల్లిపాలెం వంతెన వరకు దాదాపు 70 కిలోమీటర్ల మేర ఉన్న తీరప్రాంతాన్ని కలుపుకుంటూ 216 జాతీయ రహదారి విస్తరణకు ప్రతిపాదించామని, దీనివల్ల తీర ప్రాంతంలో కరకట్టగా కూడా ఉపయోగపడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి కృషి చేయాలని మచిలీపట్నం ఎంపీని కోరినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా 216 జాతీయ



రహదారితో పోర్టు కనెక్టివిటీకి మొదటగా లీఫ్ ఫ్లైఓవర్ నమూనాను ప్రతిపాదించారని అయితే రైతుల కోరిక మేరకు దానిని మార్పు చేసినట్లు తెలుపుతూ దీనివల్ల భూ సేకరణ తగ్గుతుందని అన్నారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిని మూడు స్తంభాల సెంటర్ వరకు విస్తరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఎంపీ బాలశౌరి కృషి వల్ల చిలకలపూడి, బందరుకోట, కరగ్రహారం, పోతేపల్లి ప్రాంతాల వద్ద నాలుగు రైలు ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ఓబి) మంజూరయ్యాయని, ప్రస్తుతం అవి టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సాస్కీ కింద మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి దాదాపు రూ.100 కోట్లు నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

తొలుత సమీక్షా సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా లక్షకు పైగా జనాభా ఉన్న కృష్ణలంక ప్రాంతంలో తరచుగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్కడ తగిన విధంగా మార్పులు చేయాలని, అదేవిధంగా పెనమలూరు నుండి బెంజ్ సర్కిల్ మీదగా న్యూ బస్ స్టేషన్ వరకు ఫ్లైఓవర్ కు ప్రతిపాదించారు. జాతీయ రహదారులు 16, 65 అనుసంధానం చేసే విధంగా డిపిఆర్ లో పొందుపరచాలని కోరారు. సమావేశంలో జాతీయ రహదారుల ఆర్వో ఆర్ కే సింగ్, పీడీ విద్యాసాగర్, రాష్ట్ర రహదారులు ఆర్వో హరికృష్ణ, పీడీ సాయి శ్రీనివాస్, అమరావతి రింగ్ రోడ్ పిడి పార్వతీశం, ఆర్ అండ్ బి ఎస్ఈ శంకర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్, డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపల్ కార్యాలయానికి దాత పేరు



## కార్యాలయ స్థలం దానం చేసిన అక్కల గంగాధరరావు నాయుడు (మునుసుబు)

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో దాత పేరు గుర్తుగా బాధ్యతగా పేరు పెట్టిన స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, చైర్మన్ చిట్టి బాబు, వైస్ చెర్మన్ చుటకుదురు శ్రీనివాస్ కిమరియు పాలక వర్గానికి ఒకక్కరికి కృతజ్ఞతలు తెలిపిన జన సేన నేత అక్కలరామ మోహన్ రావు( గాంధీ ), అక్కల ప్రసాద్చరిత్ర కలిగిన కొండపల్లి నాటి పంచాయితీ కార్యాలయం నేటి మున్సిపాలిటీ కార్యాలయం కోసం విలువైన స్థలాన్ని దానం చేసిన దాతకు గౌరవం దక్కిందికొండపల్లి పంచాయితీ మొదటి సర్పంచ్ గా కొండపల్లి ప్రజలకు విలువైన సేవలు అందించిన అక్కల గంగాధర్ నాయుడు (మునుసుబు) పేరు కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయం కు పెట్టారు. నాటి పంచాయితీ కార్యాలయం కోసం సుమారు 20 సెంట్లు మేర స్థలాన్ని, కచేరి కింద 3 సెంట్లు స్థలాని (5 కోట్లు విలువ )దానం చేసిన గంగాధర్ నాయుడు కొండపల్లి లో మరికొన్ని భూములు ప్రభుత్వ అవసరాల కోసం దానం చేసారుపంచాయితీ నుండి మున్సిపాలిటీగా అవతరించిన కొండపల్లి కార్యాలయానికి దాత పేరు పెట్టడంలో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు బాధ్యతగా వ్యవహరించి స్థల దాత పేరు కార్యాలయం పై లిఖించారు.

అనివార్య కారణాలతో ఇప్పటివరకు స్థలం దానం చేసిన వ్యక్తి పేరు స్థానిక ప్రజలకు తెలియకుండా పోయిందన్నారు. అయితే ప్రస్తుత మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతగా స్థల దాత పేరు పెట్టడం ఇతరులకు ఆదర్శమని కొనియడారు. చారిత్రత్మక కొండపల్లికి మొట్ట మొదటి సర్పంచ్‌గా, మునుసుబుగా, జిల్లా బోర్డు సభ్యుడుగా విశేష సేవలు అందించిన అక్కల గంగాధర్ నాయుడు (మునుసుబు)కు ఇప్పుడే గౌరవందక్కిందన్నారు. ఆయన వారసులు అక్కల ప్రసాద్, అక్కల సత్యనారాయణ, అక్కల వర ప్రసాద్ కూడా మున్సిపాలిటీ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రారంభమైన రీసర్వే

**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంలో నాలుగవ విడతగా నిడు మోలు, కోసూరు గ్రామాల్లోని పొలాలకు సంబంధించి రీసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి రెవెన్యూ, సర్వే సిబ్బంది ప్రారంభించారు. మండల తహసిల్దార్ కే మస్తాన్, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు పర్యవేక్షణలో నిర్వహించే రీసర్వేకా ర్యక్రమం నిడుమోలులో వీఆర్వో ఏ రవి, సర్వేయర్లు తెల్లాకు లప్రదీప్ (నిడుమోలు),మాగంటి ఆంజనేయులు (కూచిపూడి) ప్రారంభించారు. అలాగే కోసూరు గ్రామంలో నిర్వహించే సర్వే కార్యక్రమంలో వీఆర్వో ఎం. నవీన్ రెడ్డి, సర్వేయర్లు ఇమ్రాన్ పఠాన్ ఖాన్ (కోసూరు), అబ్దుల్ అలీ (మొవ్వ-1), తాతా లలిత (మొవ్వ-2) చేపట్టారు. రైతులు తమ భూములు యొక్కపట్టాదార్ పాస్ పుస్తకాలు, దస్తావేజులునకళ్ళు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు అందజేయాలని ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు తెలిపారు.

# పాఠశాలకు మైకు వితరణ



**జగ్గయ్యపేట, జనవరి 02, మేజర్ న్యూస్ :** మండలంలో పోచంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)కు పోచం పల్లి గ్రామస్తులు తెల్లూరి గోవిందరెడ్డి మండల విద్యాశా ఖాధికారి ఎల్ చిట్టిబాబు సమక్షంలో 17,500 విలువ చేసే అహుజా కంపెనీ 50 వాట్స్ మైకును పాఠశాలకు బహుకరించడం జరిగింది.

ఈ సందర్భంగా మైకు దాత తెల్లూరి గోవిందరెడ్డి మాట్లాడుతూ నేను, నా ఇద్దరు కుమారులు, కుమార్తె ఇదే పాఠశాలలో చదువుకున్నామని, నా కుమారులలో ఒకరు చార్టెడ్ అకౌంటెంట్ గా, మరొకరు సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ గా పనిచేస్తున్నారని, మాకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ పాఠశాలకు మా వంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో ఈ పాఠశాలకు ఈ మైకును బహుకరించడం జరిగిందని, విద్యా ర్థులందరూ మంచిగా చదువుకొని ప్రయో జకులు కావాలని, తల్లిదండ్రులకు, పోచంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్నం దుకు కృతజ్ఞతగా ఈ పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడే మైకును బహుకరించడం ఒక మంచి కార్యక్రమమని తెలియజేస్తూ తెల్లూరి గోవిందరెడ్డిని దుశాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు అల్లిక నరసింహారావు, కొమరగిరి గంగాధరరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మిద్దె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్ ట్రస్టు సేవలు అభినందనీయం....

**జగ్గయ్యపేట, జనవరి 02, మేజర్ న్యూస్ :** మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా ఆర్ ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వంద మంది నిరుపేదలైన వృద్ధ మహిళలకు చీరలు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం సభలో అధ్యక్షులు అన్నె పాగ దుర్గామహేశ్వరరావు పలువురు పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు డబ్బులు ఉన్నవాళ్లు మాత్రమే చేస్తారు తన దగ్గర ఏమీ లేక పోయినప్పటికీ ఉన్నంతలోనే సాటి మనిషికి సహాయం చేయాలని సంకల్పంతో ఈ నూతన సంవత్సరంలో నిరుపేదలైన వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం గొప్ప విషయం అని, భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఆర్‌ఎస్ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేసి నిరుపేదలు అనాధలకు సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని







కారుపాటి డేవిడ్, అన్నెపాగ నరసింహారావు, మార్కపూడి వంశీ, చిలక నాగేశ్వరరావు,పాము సుధీర్ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్ ట్రస్టు ద్వారా మంచి మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మహిమ గల ప్రార్ధన మందిర ఆవరణలో దైవ సేవకులు డేవిడ్ రాహేలమ్మ, ముందుగా నూతన సంవత్సర కూడిక ఏర్పాటు చేయడం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం అవ్వాలని ప్రభువైన ఏసుక్రీస్తును ప్రార్థింస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అన్నెపాగ శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ రాణి, సెక్రెటరీ విజయరామరాజు, మాజీ ఎంపీటీసీ ఇదమ్మా, పద్మ, పెద్దలు గోపాల్ రావు తిరపయ్య,శ్రీ తిరుమల వెంకటేశ్వర అంబోజి ముత్యాలరావు, పుల్లయ్య, దేవమణి,మాతశీగి మణి,ముల్లంగి ఆసీస్, ముత్తమ్మ,షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల శాఖ పక్షాన ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారిని 1 సిహెచ్ పుష్పలత మండల విద్యాశాఖ అధికారిని 2 పివి మాలినికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రెడ్ స్టార్. జిల్లా కార్యవర్గ సభ్యులు డి.హరి ప్రసాద్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే ఏ ఆర్మ్ స్ట్రాంగ్, ఎస్. సూర్యనారాయణ గౌరవ అధ్యక్షులు పిఎస్ఎల్వి కృష్ణారావు సహాధ్యక్షురాలు పి కుమారి జిల్లా కౌన్సిలర్ జె. శివ లీల గుంటుపల్లి ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుగుణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## జూదాలపై కఠిన చర్యలు తప్పవు

### గన్నవరం సీఐ శివప్రసాద్ హెచ్చరిక




**గన్నవరం, జనవరి 2, మేజర్ న్యూస్ :** గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా కోడిపందాలు, గుండాట, పేకాట వంటి అక్రమ జూదాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గన్నవరం సీఐ శివప్రసాద్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, గన్నవరం డిఎస్పి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం పోలీస్ నిఘాలో ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరైనా జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలందరూ సంక్రాంతి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సాంప్రదాయ క్రీడల్లో పాల్గొంటూ ఆనందోత్సాహాల మధ్య పండగను నిర్వహించుకోవాలని కోరారు.

## కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం



**పెనుగంచిప్రోలు, జనవరి 2 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం, పెద్ద తిరునాళ్ల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అన్ని శాఖల వారు అమ్మవారి రంగుల మహోత్సవము, పెద్ద తిరునాళ్ళు మహోత్సవమును విజయవంతం చేయవలసినదిగా వివిధ శాఖల సిబ్బందికి సూచనలు సలహాలు జారీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి, డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసిపి. తిలక్, సిఐ పి వెంకటేశ్వరరావు. ఆర్డీవో బాలకృష్ణ. తహసిల్దార్ శాంతిలక్ష్మి, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ ఫెస్టివల్ కమిటీ మెంబర్ చుంచు. రమేష్, పిహెచ్సి, అగ్నిమాపక సిబ్బంది, కార్యనిర్వహక ఇంజనీరు, వివిధల శాఖల సిబ్బంది పాల్గొన్నారని ఉప కమీషనర్ కార్యనిర్వహణాధికారి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న డీసీపీ



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుప తమ్మ అమ్మవారిని శుక్రవారం డిప్యూటీ సూపర్ని ర్డెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారా యణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికి, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చదువుల సిరితో కుటుంబానికి కొత్త వెలుగు

**బాగా చదువుకొని తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితాలివ్వండి**

**మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతంగా ఎదగండి**

**బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి**

**పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా/నందిగామ, జనవరి 02, మేజర్ న్యూస్ :** బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడం ద్వారా కుటుంబంలో కొత్త వెలుగులు నింపొచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, కల్పనాచావ్లా వంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులతో అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి శుక్రవారం కంచికచర్ల మండలం, పెండ్యాల జెడ్పీ ఉన్నతపాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల సన్నద్ధత స్థితిగతులను పరిశీలించారు. మార్చి 16 నుంచి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుతెన్నులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని.. వారి శ్రమకు తగిన ఫలితాన్ని ఇచ్చేందుకు కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. బాగా చదువుకొని ఎదిగితే కుటుంబంతో పాటు గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఆ సర్టిఫికెట్‌ను తల్లిదండ్రుల చేతిలో పెట్టాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో చదువుపై దృష్టి సారించాలని, పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థుల ఉన్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వాటిని ఉపయోగించుకొని షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట, జనవరి 02, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా మండలంలో అన్నవరం గ్రామం నందు చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామీణ సిసి రోడ్లకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామాన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, పొలాలకు వెళ్లే డొంక రోడ్ల సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నితిన్ పంచాయతీరాజ్ డిఈఈ శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, కాచవరం కాలువ చైర్మన్ కానూరి కిషోర్, డోగుపర్తి విష్ణు, సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యలమందల కవి, ఏపీవో రామకృష్ణ, వడ్డేంపుడి సీతారాములు, గీత శ్రీనివాసరావు, చారల శ్రీను, తిక్కల రమేష్, బాణావతు లక్ష్మి, చిగురుపాటి ప్రసాద్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కార్యదర్శి పజ్జూరు పుట్టినరోజు వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జిల్లా పార్టీ కార్యదర్శి పజ్జూరు వెంకయ్య జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. జి కొండూరులో జరిగిన ఈ వేడుకలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య హాజరై ప జ్జూరు వెంకయ్య ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు టీడీపీ మండల నాయకులు పాల్గొని వెంకయ్యకి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి విజయ్ బాబు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు కార్యదర్శి లంక నాగేశ్వరావు మైలవరం నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్ కార్యదర్శి బడుగు రమేష్ మాజీ సర్పంచ్ చందా నాగయ్య, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పల్లె పండుగ-2.0కు శ్రీకారం

**గ్రామ సీమల అభ్యున్నతికి పవన్ కళ్యాణ్ కృషి**

**రూ.1.90 కోట్లతో ఆరు ప్రధాన రహదారుల నిర్మాణం**

**హైవే అనుసంధాన రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ**

**రూ.45లక్షలతో క్లబ్ టూ ఎన్.హెచ్-216**

**రోడ్డు నిర్మాణం ప్రారంభం**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గంలో పల్లెపండుగ 2.0 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో ఆర్.అండ్.బీ రోడ్డు వద్ద నుంచి జాతీయ రహదారి-216 వరకూ కనెక్టివిటీ కోసం నూతన తారు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. పల్లెపండుగ -2.0 కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.45లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామ సీమల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌళిక సౌకర్యాలు కల్పించి పూర్వపు ఔన్నత్యం కల్పించేందుకు పవన్ కళ్యాణ్ తన శాఖ ద్వారా తగిన నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పల్లె పండుగ మొదటి విడతలో పవన్ కళ్యాణ్ సహకారంతో ఉపాధి పథకం నిధులు రూ.31కోట్లతో నియోజకవర్గంలో 50 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. తాజాగా చేపట్టిన పల్లెపండుగ-2 కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.కోటీ 90లక్షలతో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రానికి విడుదల అయిన సాస్కి నిధుల నుంచి నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.14.57 కోట్లతో మరో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రధాన రహదారుల నిర్మాణం విస్మరించిన నిర్లక్ష్య ఫలితంగా ధ్వంసమైన అన్ని రహదారులను కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

**నివాసితులు, విద్యార్థుల అభినందనలు**

సుదీర్ఘ కాలంగా తమ రోడ్డు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న నివాసితులు, రెండు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చల్లపల్లిలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నివాసితులు, విద్యార్థులు రోడ్డు నిర్మాణం కోసం అర్జీ సమర్పించగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ రోడ్డు చల్లపల్లి - మచిలీపట్టణం ఆర్ అండ్ బీ రోడ్డుకు - జాతీయ రహదారి-216కు అనుసంధాన రహదారిగా వాహనదారులకు, గ్రామస్థులకు, నివాసితులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే రహదారిగా గుర్తించి, పల్లె పండుగ-2.0 కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో చేపట్టిన ప్రధాన రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా ఉపాధి నిధులు రూ.కోటీ 90లక్షల నుంచి అత్యధికముగా ఈ రోడ్డుకు రూ.45లక్షలు కేటాయించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు నివాసితులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియచేసి ఘనంగా సత్కరించారు.

**గోకులం షెడ్డు ప్రారంభం**

పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా లక్ష్మీపురంలో పాడిరైతు కనకమేడల రంగారావు ఉపాధి నిధులు రూ.2,03,000లు సబ్సిడీతో లబ్ధిదారు వాటా రూ.27వేలతో నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఏపీఎస్ ఐడిసీ డైరెక్టర్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛ ఏపీ డైరెక్టర్ బోలెం నాగమణి, పీఏసీఎస్ చైర్మన్లు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), బొందలపాటి వీరబాబు, వైస్ ఎంపీపీ-2 పిట్టి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, ప్రముఖులు కొత్తపల్లి భుజంగరావు, ఎంపీడీఓ ఎంఎం ఆనందకుమారి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు అడపా రవి, కూటమి నాయకులు ,పంచాయతీ కార్యదర్శి శైలజ, పాల్గొన్నారు.

# రైతన్నలకు రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సర కానుకగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు నేటినుండి నుంచి 9వ తేదీ వరకు ఊరూరా జరిగే గ్రామసభల్లో పంపిణీ చేయడం రెవెన్యూ శాఖ ప్రారంభించింది. గతంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వైకాపా ప్రభుత్వం జగన్ బొమ్మలతో భూహక్కు పత్రాలు ఇచ్చింది. దీనిపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూహక్కు పత్రాల (బీహెచ్పీ) స్థానంలో రాజ ముద్రతో కొత్త పట్టాదారు పాస్పుస్తకాలు(పీపీబీ) పంపిణీ చేయాలని నిర్ణయించి, దీనికి రూ.22.50 కోట్లు విడుదల చేసి, ముద్రణ పూర్తయిన పట్టాదారు పాస్ పుస్తకాల్ని సత్వరమే రైతులకు అందించాలని ఇటీవల కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశించిన విషయం విదితమే. దీంతో రెవెన్యూశాఖ జనవరి 2 నుంచి 9 వరకు జరిగే గ్రామసభల్లో పాత భూహక్కు పత్రాలను తిరిగి తీసుకుని పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని శుక్రవారం ప్రారంభించడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**గుడ్లవల్లేరులో..** గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన గ్రామ సభలో తహశీల్దార్ బి.లోకరాజు, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ లు, అతిథులుగా విచ్చేసిన గుడ్లవల్లేరు ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లభనేని రంగబాబు లు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందచేసారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పరమైన చిత్రాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందచేయడం ముదావహమని అన్నారు. రైతులకు వారి భూమిపై వారికే సర్వ హక్కులు వుండేలా పట్టాదారు పాసు పుస్తకాలు రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు తక్షణం అందేలా ప్రణాళికలు రూపొందించిన కూటమి ప్రభుత్వం పంపిణీని నేడు ప్రారంభించడంతో రైతన్నల మోముల్లో ఆనందం తాండవిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, విఆర్వోలు ప్రకాష్, యుగంధర్ లు, టిడిపి నాయకులు సూరపనేని పరంధామయ్య, కళ్యాణపు నవాబు, సాయి లు, గుడ్లవల్లేరు, వేముగుంట రైతులు పాల్గొన్నారు.




# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

### నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే..

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-2 కార్యాలయం,లో సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 11 కేసులపై విచారణ జరిపి వారికి రూ.3,100లు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు జమలయ్య, జైపాల్,శివరామ కృష్ణ, రాజ్ కుమార్, గోపిరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు



**మొవ్వ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2005లో సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి జి రామ్ జి పేరుతో నూతన పథకాన్ని ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ ఈ నెల 5 జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగే గ్రామసభలలో నూతన చట్టాన్ని రద్దు చేయాలని, 2005 చట్టాన్ని పునరుద్ధరించి అమలు చేయాలని కోరుతూ గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున గ్రామసభలో నిరసనలు తెలియజేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పథకంలో రాష్ట్రాలపై భారాల మోపుతూ భవిష్యత్తులో గ్రామాల్లోయి ఉపాధి హామీ కార్మికులకు పని దినాలు తగ్గే పరిస్థితి ఉంది. పని దినాలు 125 రోజులకు పెంచినట్లు పేపర్లో ఉంటుంది తప్ప ఆచరణలో వంద రోజులు లోపే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. సరాసరి ప్రతి వ్యక్తికి 50 రోజులు మించి పనులు దొరకని పరిస్థితి గత 20 సంవత్సరాల నుంచి చూస్తూనే ఉన్నాము. అట్లాగే జాతి పిత గా పిలుచుకునే మహాత్మా గాంధీ పేరుమీద ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పేరుతో మార్పు చేయటాన్ని మరొకసారి ఈ దేశంలో గాంధీని కేంద్ర ప్రభుత్వం చంపేసింది. పేద ప్రజలకు ఎంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే స్థితి నుంచి మళ్లీ దుర్భర జీవితాలకు గురయ్యే పరిస్థితులు ఈ కొత్త చట్టం వల్ల ఏర్పడతాయి. కావున జనవరి 5న గ్రామసభలలో పాత చట్టాన్ని పునరుద్ధరణ చేసి నూతన చట్టాన్ని రద్దు చేయాలని గ్రామ సభలో తీర్మానం చేయించాలని కోరుచున్నామని కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు అన్నారు.

# జొన్నల మారయ్యను జనసేన కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో బందరు మండలం బుద్ధాలపాలెం గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ పిఏసి ఎస్ ఛైర్మన్ కొక్కు లక్ష్మణరావు నాయకత్వంలో స్థానిక వైసిపి నాయకుడు జొన్నాల మారయ్య డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు రామకృష్ణ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జొన్నల మారయ్య మాట్లాడుతూ జనసేన ఆశయాలు సిద్ధాంతాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి నచ్చి జనసేన పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు.జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కులమత పార్టీల బేధం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని మారయ్య రాకతో బుద్దాల పాలెంలో జనసేన పార్టీ మరింత బలపడిందని, నియోజవర్గంలో పలుచోట్ల జనసేన పార్టీలో చేరడానికి, వైసిపి నాయకులుసిద్ధంగా ఉన్నారని త్వరలోనే పెద్ద ఎత్తున వారిని జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తామని తెలిపారు.బుద్దాలపాలెం ఇంచార్జ పిఏసిఎస్ ఛైర్మన్ కొక్కు లక్ష్మణ తో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బుద్దాలపాలెం జన సైనికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు గడ్డం రాజు, బుద్దాలపాలెం మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ వాలిశెట్టి నాగేంద్రం,కొక్కు శ్యామలరావు, కొఠారి వాకలరావు,కొక్కు వెంకటరామయ్య,కొక్కు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామంలో రైతు బజారు ఏర్పాటు చేయండి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు.



**పెనుగంచిప్రోలు, జనవరి 2 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు వినతి పత్రం సమర్పించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో అతిపెద్దదైన తిరుపతమ్మ అమ్మవారి పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు పంచాయతీ గ్రామంలో సుమారుగా 25 వేల జనాభా చుట్టు ప్రక్కల 15 గ్రామాలు వారు నివసిస్తున్నారు. రైతు బజారు ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కలెక్టర్ని కోరారు. ఈ గ్రామంలో అనుసంధానంగా ఉన్న నాలుగైదు గ్రామాల ప్రజలు పెనుగంచిప్రోలు మండల కేంద్రానికి వచ్చి వారికి అవసరమైన వస్తువులు సరుకులు నిత్యము గ్రామానికి వస్తూ పోతు ఉంటారు కానీ గ్రామంలో రైతు బజార్ లేక కూరగాయలు ధరలు ఎక్కువగా ఉండటం వలన చాలామంది పేద ప్రజలు అనేక కూరగాయలను కొనే పరిస్థితి లేదు. నందిగామ జగ్గయ్యపేట రైతు బజార్ లో ఉన్న కూరగాయలకు ఇక్కడ కూరగాయలకు రేట్లు అధికంగా ఉన్నాయి.కనుక మా యందు దయ ఉంచి మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలో రైతు బజార్ ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కలెక్టర్ కోరారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంలో 2023 సం. లో జరిగిన రీసర్వే పొలాలకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పెడసనగల్లులో716 మందికి, బార్లపూడిలో191 మం దికి రాజముద్రతో రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మతో కలిగిన పాత పట్టాదారుపాస్ పుస్తకాలను రైతుల దగ్గర నుంచి తీసుకుని కొత్త పుస్తకాలను పంపిణీ చేశారు.ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ కే. మస్తాన్, ఆర్ ఐ ఏ.విజయదుర్గ, సర్పంచ్ కైతేపల్లి అన్నామణి(పెడసనగల్లు), కే.ఎల్.వి.ప్రసాద్ (బార్లపూడి), సచి వాలయ సర్వేయర్ బి.రామ శివప్రసాద్, వీఆర్వో లు కే.పీ.నెహ్రూ, ఎం. ఖాసిం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుఎన్. వీరేంద్ర, నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు యుద్ధనపూడి.రాఘశేఖర్ లు పాల్గొన్నారు.

# గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం కేతన కొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రపంచ దేశాలలో శాంతి, సమాధానము ఉండాలని, ప్రజలం దరూ ఆరోగ్యంగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండాలని,రాష్ట్ర ప్రభుత్వాల కొరకు, నాయకులు, అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవుని దివ్యమైన కాపుదల, భద్రత అందరికీ ఉండాలని ఆశించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ నాయకులు కొమ్మూరి బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రార్థించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పెద్దలు యోబు, మాణిక్యరావు, ప్రభుదాస్, హరీష్, రవి, నాగరాజు, డేవిడ్ రాజు, ప్రేమ్ సాగర్, విశ్వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీని అభినందించిన సిఎం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వసతి గృహాల బాలికలకు అవసరమైన శానిటరీ నాప్కిన్ ఇన్సినీరేటర్లు పంపిణీకి ప్రత్యేక చొరవ చూపిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.



## తుది వస్తువుల ధరల భారీ పెంపుపై 'ఫైఫా' ఆందోళన

**రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిక**

**విజయవాడ జనవరి 2 మేజర్ న్యూస్ :** సెంట్రల్ ఎక్సైజ్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2025 తర్వాత వచ్చిన రేటు నోటిఫికేషన్ ద్వారా పొగాకు ఉత్పత్తులపై పన్నుల భారీ పెంపు... రైతులు, గ్రామీణ వాటాదారులలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ఎగుమతి ద్వారా వచ్చే ఆదాయం తగ్గడం, దేశీయ ధరలు పెరగకపోవడం, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, నియంత్రణల కారణంగా సాగు విస్తీర్ణం తగ్గడంతో రైతులు ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నారు. అధిక పన్నులు వినియోగాన్ని తగ్గించడంలో చారిత్రాత్మకంగా విఫలమయ్యాయి. బదులుగా అవి అక్రమ వాణిజ్యాన్ని విస్తరించాయి, ఖజానాకు ఆదాయ నష్టాన్ని కలిగించాయి. ప్రస్తుత పన్ను పెంపు వినియోగదారులను స్మగ్లింగ్, అక్రమ ఉత్పత్తుల వైపు నెట్టివేస్తుంది. ఇది నేరుగా భారతీయ రైతులకు హాని కలిగిస్తుంది. విదేశీ ఉత్పత్తిదారులకు లాభం చేకూరుస్తుంది.

## సరికొత్త రూ. 20 ప్యాక్‌లో గోద్రెజ్ జెర్సీ బాదం మిల్క్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఫ్లేవర్డ్ మిల్క్ కేటగిరీలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుడుతూ రూ. 20 ఖరీదు చేసే బాదం మిల్క్ 110 మిల్లీ లీటర్ల ప్యాక్‌ను గోద్రెజ్ జెర్సీ ఆవిష్కరించింది. కేటగిరీ ఎంట్రీ ధరను రూ. 10 మేర తగ్గిస్తూ, ఈ రేటులో భారత్‌లో లభిస్తున్న బాదం మిల్క్ ఇదే కావడం గమనార్హం. వివిధ దిగ్గజ బ్రాండ్‌లవ్యాప్తంగా దీని ధర రూ. 30 స్థాయిలో ఉంటోంది. కుటుంబాలు మెచ్చిన పానీయాల శ్రేణి ఈ సరికొత్త ఎంకేయూతో మరింత విస్తృతమవుతుంది. తద్వారా విస్తృత స్థాయిలో వినియోగదారులకు, ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు బలవర్ధకమైన ఫ్లేవర్డ్ మిల్క్ మరింత అందుబాటులోకి వచ్చినట్లవుతుంది. ప్రత్యేకంగా జనరల్ ట్రేడ్‌లో ఆవిష్కరించబడిన గోద్రెజ్ జెర్సీ రూ. 20 ఖరీదు చేసే బాదం మిల్క్ ఇప్పటికే తొలి 75 రోజుల్లో సుమారు 15,000 ఔట్‌లెట్స్‌కి చేరిందని గోద్రెజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతను రాజ్ తెలిపారు.

## ఎండీ నాహిద్‌కి సత్కారం



**విజయవాడ మేజర్ న్యూస్ :** లబీపేటలో షహరి జమయత్ అహలె హదీస్ విజయవాడ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన మస్జిద్ ఏ తౌహీద్ శుక్రవారం జుమ్మా నమాజ్ చేసుకొని ఘనంగా పునః ప్రారంభించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండీ నాహిద్‌ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జమాత్ ప్రెసిడెంట్ నసీర్ అహ్మద్ ఓమరి, వైస్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, సెక్రెటరీ రిజ్వానుల్లా ఖురేషి, ట్రెజరర్ అబ్దుల్ ఖయ్యూమ్ పాల్గొన్నారు.

## మహానేత దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు



**కోడూరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** మహానేత, దివిసీమ గాంధీగా ప్రసిద్ధి చెందిన మాండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను శుక్రవారం శ్రీమన్నారాయణ మత్యాకరా సంఘం (ఉల్లిపాలెం) ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో ఉన్న ఎం.వి. కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ మత్యకార సంఘం ఉల్లిపాలెం అధ్యక్షులు కోకిలిగడ్డ రఘురామ్, సభ్యులు వదుగు పునరావు, కోప్పనాతి శ్రీనివాసరావు, సమ్మెట శంకరావు, సమ్మెట గోపయ్య, కన్నా లక్ష్మణరావు, నాడాకుదిటి అంజనేయులు పాల్గొన్నారు. అలాగే జనసేన కూటమి నాయకులు, మాండలి వెంకట కృష్ణారావు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శతజయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# మోదుమూడి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పల్లె పండుగ-2 కార్యక్రమంలో భాగంగా రూ.కోటీ 90 లక్షలతో ఆరు రోడ్లు నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో ఉపాధి పథకం నిధులు రూ.91లక్షలతో రెండు కిలోమీటర్ల ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.2,30,000 విలువ కలిగిన గోకులం షెడ్డు నిర్మాణానికి ఉపాధి నిధులు రూ.2,07,000లు మంజూరు కాగా లబ్ధిదారు వాటా రూ.23వేలు వ్యయంతో బచ్చు మల్లికార్జునరావు నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను చేపట్టడంతో పల్లెలకు మహర్దశ కలిగిందన్నారు. పల్లె సీమలకు పునరుజ్జీవనం కల్పించేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. పల్లె పండుగ-2 కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో రూ.కోటీ 90 లక్షలతో ఆరు తారు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు డిప్యూటీ సీఎం చొరవతో రాష్ట్రానికి మంజూరైన సాస్కి నిధుల నుంచి నియోజకవర్గంలో ఆరు రోడ్ల నిర్మాణానికి రూ.14.57 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో దశ మరికొన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ బచ్చు బేబీ, యువ నాయకుడు మండలి వెంకట్రామ్, ప్రత్యేక అధికారి పెనుమూడి ఎంపీపీ సుమతీ దవి సాయిబాబు, జనసన గుడివాక శేషుబాబు, బచ్చు రఘునాథ్ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, బచ్చు వెంకటనారాయణ, కటికల వసంత్, బొప్పన భాను, పీఆర్ ఏఈ బ్రహ్మానందబాబు, ఉపాధి పథకం ఏపీఎం రవికుమార్, పంచాయతీ కార్యదర్శి నవీన్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నిడుమోలులో హిందూ సమ్మేళనం

**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిడుమోలు గ్రామ సెంటర్లో ఈనెల4వతేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ప్రధాన నిర్వహకులు జొన్నలగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని కారకంపాడు, చినముత్తేవి, అవిరుపూడి, పాలంకిపాడు, కొరిమెర్ల,ఎలకుర్రు తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. జొన్నలగడ్డ రవి, తమ్మన హరికృష్ణ ప్రసాద్, నిభానుపూడి శ్రీనివాసరావు, కుక్కల. నాగేశ్వరరావు, ఇడుపులపాటి వంశీకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ...



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరణించిన పరిమి రమేష్ వర్ధంతి సందర్భంగా, ఆయన స్మారకార్థంగా నిడమానూరు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పరిమి వంశీ, ఆయన సతీమణి పరిమి సింధూర పాల్గొని,విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. విద్యే సమాజాభివృద్ధికి పునాది అనే భావనతో, గ్రామ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా విశేషంగా కృషి చేసిన పరిమి రమేష్ సేవలను స్మరించుకుంటూ, ఆయన స్ఫూర్తితో కుటుంబ సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు హర్షాతిరేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పరిమి రమేష్ ఆశయాలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా కొనసాగడం గర్వకారణమని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలుగుదేశం నాయకులు ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించారు.ఏ ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రజా దర్బార్లో 11 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దున్న రాజేష్, మండలి రామ్మోహన్రావు, కొల్లూరి బసవేశ్వర రావు, గుంటూరు వినయ్, నాగిడి రాంబాబు,, తదితరులు పాల్గొన్నారు..

## బాల్య వివాహాలు నివారణకై జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల్య వివాహ ముక్తా భారత్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పిడి ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్.రాణి, నోడల్ అధికారి సుధారాణి, ఈవో విజయ లక్ష్మి జిల్లాలోనీ 8 ప్రాజెక్ట్ ల సిడిపిఓలు, శిశు సంరక్షణ అధికారి బి. కిషోర్, సంరక్షణ అధికారులు మధుబాబు,ప్రశాంతి, శైలజ, సమన్వయకర్త నాగరాజు తదితర ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమయం కంటే ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్** సమయం కంటే ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యమని కొంతమంది ఆర్టీసీ డ్రైవర్లు సమయం చాలటం లేదని మితిమీరిన వేగంతో ప్రయాణికులను ఇబ్బందులకు ఉరి చేయటం బాధాకరమని అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి యువకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యువకుమార్ మాట్లాడుతూ అవనిగడ్డ విజయవాడ కరకట్టపై నడుస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణం భయాందోళనలకు గురి చేసేలా ఉంటుందన్నారు. ఒకవైపు వంటకాలువ మరోవైపు పంట పొలాలు నడుమ స్పీడ్ బ్రేకర్లు ఉన్న సింగిల్ రహదారిపై ఆర్టీసీ బస్సులు రాకెట్లా దూసుకుపోతుంటే ప్రయాణికులు తీవ్ర భయాందోళన గురవుతున్నారని అన్నారు. మీపై ఆధారపడి 40 మంది ప్రయాణికుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్న విషయాన్ని ప్రతి డ్రైవరు ఆలోచన చేయాలన్నారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ పొగ మంచు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రతి డ్రైవర్ అప్రమత్తంగా ఉండాలని, ప్రమాద రహిత సురక్షిత ప్రయాణం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ప్రైవేటు బస్సు డ్రైవర్ల పనితీరును ఆర్టీసీ వారు గమనిస్తూ ఉండాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ కే హనుమంతరావు మాట్లాడుతూ గత ఏడాది ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఒక ప్రాణహాని కూడా జరగ లేదని, చిన్న చిన్న సంఘటనలు తప్ప మేజర్ ఆక్సిడెంట్లు ఏమీ లేకుండా పనిచేసిన ఆర్టీసీ డ్రైవర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్వైజర్లు యూనియన్ నాయకులు ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్ధిలో ముస్లిం సామాజిక వర్గం ముఖ్య భూమిక పోషించింది





**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ అభివృద్ధిలో ముస్లిం సామాజిక వర్గం ముఖ్య భూమిక పోషించింది. విజయవాడ అభివృద్ధికి ఆటోమొబైల్ ఇండస్ట్రీ ఏ విధంగా దోహదపడిందో..ఆ రంగంలో ఎక్కువగా వున్న ముస్లిం సామాజిక వర్గం కూడా విజయవాడ అభివృద్ధికి దోహదం చేసిందని విజయ వాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. లబ్బీపేట లోని డాక్టర్ వై.వి. రావు హాస్పటల్ రోడ్‌లో జమాతే అహ్లె హదీస్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరిగిన మస్జీద్‌లో తొలి నమాజు, దువా, ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం శుక్రవారం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మె ల్యే గద్దె రామ్మోహన్ హాజరయ్యారు. వీరికి జమాతే అహ్లె హదీస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూక్ షిబ్లీతో పాటు మత పెద్దలు స్వాగతం పలికారు. నాలుగు అంతస్తుల మస్జీద్ భవనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పూర్తిగా పరిశీలించారు. అనం తరం మౌలానా హఫీజ్ అబ్దుల్ వహీద్ (ఉమ్రి) మదాని ను ఎంపీ కేశినేని ,ఎమ్మెల్యే గద్దె శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంత అందమైన మస్జీద్ ను నిర్మించిన కమిటీ సభ్యులు, నిర్మాణానికి సహకరించిన దాతలకు అభినం దనలు తెలిపారు. మస్జీద్ భవనంలోని నాలుగవ అంతస్తు ను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు కేటాయించటం పై హర్షం వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అభివృద్ధి కోసం మస్జీద్ కమిటీ సభ్యులకు తన సహా య సహకారాలు అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ముస్లిం, మైనార్టీలు చేపట్టే ప్రతి కార్యక్రమానికి అండగా వుంటున్నానన్నారు.ముస్లిం సామాజిక వర్గానికి నీతి నిజాయితీకి మాత్రమే కాదు…ఇచ్చిన మాటకి కట్టుబడే స్వభావం సొంతమన్నారు. మస్జీద్ లో ప్రార్థనలు మాత్రమే కాదు…సమాజంతో ఏవిధంగా వుండాలి. ఎదుట వారు చిరాకు పెట్టినా వారిని ప్రేమతో సహనంతో మార్చుకునే విషయాలు బోధిస్తారని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ కేశినేని శివనాత్ తో కలిసి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమాఅతే అహ్లె హదీస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, సెక్రటరీ రిజ్వానుల్లా హురేషి, వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ తాజుద్దీన్ , ట్రెజరర్ అబ్దుల్ ఖయ్యూమ్… , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్, డివిజన్ అధ్యక్షుడు భాగం సాయి ప్రసాద్ ,మాజీ సెక్రటరీ అతీ కుర్రహ్మాన్ లతో పాటు మత పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి సరిచేస్తుంది





**రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం**

**పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు భరోసా**

**ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**సిద్ధాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభం**

**గుడివాడ మేజర్ న్యూస్ :** చేతకాని పాలనతో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుంది. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజ ముద్రతో అందించే పట్టాదారు పాసు పుస్తకాలు రైతుల కు భరోసా కలిగిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం తప్పులతో ముద్రించిన పాస్ పుస్తకాల స్థానంలో…. రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గుడివాడ మండలం సిద్ధాంతం గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా భూమి యజమాన్యపు హక్కు, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రైతులకు వారి భూమిపై హక్కును స్పష్టంగా నిర్ధారించే పట్టాదారు పాసు పుస్తకాలు అందించటం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను గందరగోళానికి గురిచేసి రైతులను అయోమయంలో పడేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్‌లో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాసు పుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ… గత పాలకులు వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రజల ఆస్తులపై మహాత్మా గాంధీ మాదిరిగా జగన్ ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. భూ యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే 25వేల పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, నేటి నుండి ఈ నెల 9వ వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. రైతాంగం ఆనందపడేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, గొర్రపత్రి సుబ్బారావు, ఎంఆర్వో కిరణ్ కుమార్, గ్రామ నాయకులు ఇన్నా శ్రీనివాసరావు, వీరవరపు ఏసుబాబు, అడుసుమిల్లి గోపాలకృష్ణ, అడుసుమిల్లి లక్ష్మణరావు, సురేష్, కోరుమిల్లి స్వామి, మదిరి సుబ్బారావు, కటారి రాంబా బు, ఇన్నా కృష్ణమూర్తి, బాజీ, కోటిలింగం, పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రీ సర్వేని విజయవంతం చేయండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి – మీ హక్కు నాలుగో విడత రీ-సర్వే విజయవంతం కావాలని ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీ క్షేత్రంలోని వ్యవసాయ భూమిలో రీ-సర్వే కార్యక్రమాన్ని వెంకట్రామ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ అవనిగడ్డ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ బచ్చు బాలాజీ, వీఆర్ఓలు పెండ్యాల చంద్రమోహన్, కళ్లేపల్లి వేణు, సిద్ధాబతిన నారాయణరావు, బచ్చు నాగ వాసంతి, వడుగు లక్ష్మి తిరుపతమ్మ, భోగాది చాంద్రీలత, ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి మరో ముందడుగు

**ఇబ్రహీంపట్నం రిజర్వాయర్‌లో నేడు 7.5 లక్షల చేప పిల్లల విడుదల**

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంఘంలో మన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నేడు (03.01.2026) ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద, మధ్యాహ్నం 3:00 గంటలకు, రిజర్వాయర్‌లో 7,50,000 చేప పిల్లలను విడుదల చేయనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత, ప్రాంతీయ మత్స్య సంపద అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోంది.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.ప్రత్యేకంగా మత్స్యకార సోదరులు, సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయోత్సవంగా మార్చాలని హృదయపూర్వకంగా కోరుతున్నాము.

## ఉచిత ఫల, పూల మొక్కల పంపిణీ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కాలుష్యాన్ని తగ్గించే దిశగా మొక్కలను నాటి ఆంధ్రప్రదేశ్ను హరితాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఉచిత పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో గల మూడు నియోజకవర్గాలలో ప్రజలకు ఉచితంగా పండ్ల, పూల మొక్కలను నేటి నుండి పంచ బోతున్నారని ఆసక్తి గల ఎన్జీవోలు, స్వయం సహాయక బృందాలు, ప్రజలందరు పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## తాళ్లూరి షణ్ముఖ ప్రియ ఉన్నత విద్యకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆర్థిక చేయూత



**హనుమాన్ జంక్షన్, జనవరి 2, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్‌కు చెందిన కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తిరువూరు ప్రాంతానికి చెందిన విద్యార్థిని తాళ్లూరి షణ్ముఖ ప్రియ ఉన్నత విద్య కోసం రూ. 30,336ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ, తాళ్లూరి షణ్ముఖ ప్రియ తండ్రి కాలమరణం చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో ఉన్నత విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందించాల్సిందిగా సమితిని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారని తెలిపారు. వారి అభ్యర్థన మేరకు నేడు సమితి తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల కాలంలో సమితి ద్వారా రూ.కోటి రూపాయలకు పైగా నిధులను నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయంగా, అలాగే ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు సహాయం రూపంలో అందించినట్టు ఆయన వెల్లడించారు. సేవ ద్వారా రాజకీయ లబ్ధి పొందడం తమ లక్ష్యం కాదని, కేవలం నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతోనే సంస్థను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి గౌరవ సలహాదారు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత మంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు సమితి కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కులమతాలకు అతీతంగా బాధితులకు చేయూత నివ్వటంలో కమ్మవారి ఐక్యసేవాసమితి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.

# కూటమి హయాంలో భూములకు శాశ్వత పరిష్కారం



**పెడన, మేజర్ న్యూస్ :** భూ భూముల విషయంలో గత వైసిపి ప్రభుత్వం అనేక తప్పిదాలను చేసిందని వాటన్నిటిని సరిచేసుకుని కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయకత్వంలో రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కాకతీయ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బంటుమిల్లి మండలం కొర్లపాడు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుంది అని రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజముద్రతో అందించే పట్టాదారు పాసు పుస్తకాలు రైతుల కు భరోసా కలగనిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్లో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాసు పుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం అని స్పష్టం చేశారు. గత పాలకులు వ్యవస్థల ను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రజల ఆస్తులపై మహాత్మా గాంధీ మాదిరిగా జగన్ ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. భూ యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని చెప్పారు. నేటి నుండి ఈ నెల 9వ వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని. రైతాంగం ఆనందపడేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పూర్ణచంద్రరావు, గుంటుపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కునపు రెడ్డి వీరబాబు, టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

# వేలేరు గ్రామంలో 70 ఏళ్ల తరువాత రీ సర్వేకు శ్రీకారం

**పొలిమేర దేవత సాక్షిగా.. వేలేరు, రేమల్లె, మర్రిబంధం గ్రామాల సరిహద్దుల్లో రీ సర్వే ప్రారంభం**



**హనుమాన్ జంక్షన్, జనవరి 2, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వేలేరు, రేమల్లె గ్రామాలు, ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం మర్రిబంధం గ్రామాలకు సంబంధించిన మూడు గ్రామాల పొలిమేర దేవత వద్ద రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. 19561957 సంవత్సరాల్లో స్వాతంత్ర్యం అనంతరం జరిగిన రీ సర్వే సమయంలో ఏర్పాటు చేసిన పురాతన పొలిమేర రాయి వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. అప్పట్లో ఏర్పాటు చేసిన పొలిమేర రాళ్లపై సూర్యచంద్రుల గుర్తులు చెక్కబడి ఉండటం విశేషం. ఈ రాళ్లనే ఇప్పటికీ ప్రామాణికంగా తీసుకుంటూ సర్వే కొనసా గించడం జరుగు తోంది. పొలిమేర దేవత వద్ద పసుపు, కుంకుమలు, పువ్వులు జల్లి, కొబ్బరికా యలు కొట్టి రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు రీ సర్వేను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాలు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచ నల మేరకు మండల తహసిల్దార్ బి. మురళీకృష్ణ, మండల సర్వేయర్ సిహెచ్. ఫణి కుమార్ గత నెల డిసెంబర్ 30, 2025న వేలేరు గ్రామంలో గ్రామసభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఆ గ్రామసభలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం శుక్రవారం సర్వేను అధికారి కంగా ప్రారంభించారు. వేలేరు గ్రామ పరిధిలో ఉన్న సుమారు 3,650 ఎకరాల భూమిని 16 ఖండాలుగా విభజించగా, మొదటి ఖండంలో సర్వే నెంబర్ 1 వద్ద సర్వే ప్రారంభమైంది. ఈరోజు 1వ సర్వే నెంబర్ నుంచి 50వ సర్వే నెంబర్ వరకు భూములు కలిగిన రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా పరిష్కరించేందుకు సరిహద్దు గ్రామాల పెద్దలు, రైతులను హాజరు కావాలని అధికారులు కోరారు. రైతులు అధికారులకు పూర్తి సహకారం అందిస్తూ, అవసరమైన డాక్యుమెంట్లను సకాలంలో సమర్పించాలని రాష్ట్ర రైతు కార్యదర్శి శ్రీనివాసరావు సూచించారు. రీ సర్వేతో భూ సరిహద్దులపై ఉన్న అనిశ్చితులు తొలగి రైతులకు న్యాయం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ సర్వేయర్ నాగలక్ష్మి, వీఆర్ఓ కిరణ్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అలాగే కాజా సురేష్, అంగడాల సీతారామస్వామి, పాతూరి కొండలరావు, బాణావతుల శ్రీనివాసరావు, మాలావతుల బాల, గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, రాచప్రోలు సతీష్, మొవ్వ రమేష్, పల్లగాని కిషోర్, ఆవిర్నేని పద్మాకరరావు, వజ్జా రాము, యనమదల రంగారావు తదితరులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో విజయవాడను అభివృద్ధి పథంలో నడపాలి

**విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అధికారులు అందరు సమన్వ యంతో విజయవాడ నగరపాలక సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, అధికారులు సిబ్బందితో అన్నారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజల యోగ క్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు ఈ సంవత్సరం కూడా చేపట్టి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, మరింత మౌలిక సదుపాయాలు పెంచాలని అన్నారు. ప్రధానం గా శుధ్య మైన త్రాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, ఆహ్లాదకరమైన ఉద్యానవనాలు ప్రజలకు మరింత కల్పించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, ఇన్చార్జి సెక్రెటరీ కె. ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.





## కోతుల బెడద నుంచి కాపాడండి

**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండ పర్వ గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, సుమారుగా 1000 కోతులు గ్రామంలో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, ఆడవారి పై, చిన్న పిల్లల పై భౌతిక దాడులు చేస్తూ, తీవ్ర భయానక పరిస్థితులను సృష్టించడం జరుగుతుందని, ఇళ్ళల్లో చొరబడి వస్తువులను, ఆహార పదార్థాలను పాడు చేస్తున్నాయని, ఇప్పటివరకు సుమారు 50 మంది గ్రామస్తుల మీద దాడులు చేసి, తీవ్రంగా గాయపరచడం జరిగిందని, ఈ సమస్య మీద తక్షణమే స్పం దించి గ్రామ ప్రజలను కోతుల బారి నుండి కాపాడవలసిందిగా కోరుతూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో శ్రీ చిన్నరాట్నాలును కొండపర్వ గ్రామస్తులు కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ, గ్రామస్తులు, వేముల గోపి, మహమ్మద్ సుభాని, కొవ్వూరి సురేష్, కుక్కల పూర్ణచంద్రరావు, కారంగుల శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహణతో ప్రజలకు అవ గాహన కల్పించాలని విజ యవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ప్రజాశక్తినగర్, చిట్టినగర్,ఫైజర్ పేట, కండ్రిక ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూల ర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వది లేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.



19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999